తన చావుకి
కారణం అడిగిన
ఆ ఆత్మకు
దొరికిన జవాబు!

# తమ్ముడు చెప్పిన కథ

ఆసం
శ్రీనివాస్
కథ

ఇది కథ కాదు-

కాలుతున్న రావణ కాష్టం!
దుఃఖం లేని దుఃఖ భూయిష్టం!
ప్రతి ఇంటికీ పట్టిన అరిష్టం!
ఉనికిలేని కథా వస్తువు -
ఊపిరి పోసుకున్న సజీవ స్మృతి ఈ కథ!
అందుకే... ఈ కథంటే నాకిష్టం!!

★ ★ ★

అది రాత్రి...!

రాత్రి ఎప్పుడూ నల్లగానే వుంటుం కొండొకచో దెయ్యంలా వుంటుంది!

చుక్కలన్నీ దెయ్యం కళ్లలా... చంద్రుడే కపాలంలా... మలయ మారుతపు సవ్వడి న ఊళలా...

నాకెందుకో రాత్రంటే అయిష్టం!!

తలుపులన్నీ బిడాయించుకుని ఒంట పడుకున్నాను. ఈ ఒంటరితనం... చీకట రెండూ కవలలనుకుంటా!


అందుకే నాకు ఒంటరితనమన్నా అయిష్ట

జీవితమంటే అదే! ఇష్టం లేనిది మనదౌతు ఇష్టమైనది అవతలి వాళ్లకే స్వంతమవుతు మనకెంతో ఇష్టమైనది ఆ అవతలివాళ్లకే నష్టం అ అయి వుండొచ్చుగాక - అది మనకు సంబంధం విషయం!

విధికీ, కాలానికీ నేనేమీ మేనమామని క అందుకే నా ఇష్టాఇష్టాలతో వాటికి పనిలేదు. గొప్ప మలుపుల్ని నామీద బలవంతంగా ఆనందిస్తూ వెళ్లిపోయేదే విధి! కాలసర్పం వేగంగా సాగిపోయేదే కాలం!

వీటన్నిటికీ అతీతుడిని కాలేక నే మిగిలాను ఒంటరిగా!... లేదా ఓ రచయిత

''రచయితగారూ!'' ఓ లేతకంఠం పిల



(అమ్మాయిది కాదు అబ్బాయిది!)

నేనా పిలుపుని పట్టించుకోలేదు.

''ప్లీజ్, నా కథ వినరూ...?'' అదే అర్థింపు. వారం రోజులనుండీ చెవుల్లో జోరీగలా పోరుతున్న ఆ కంఠానికి ఉనికి లేదు...! (ఈ కథకి మల్లేనే!)

నేను లేచి కూర్చోబోయి, వెంటనే మనసు మార్చుకుని పడుకున్నాను. కదిలిపోవడం, కరిగిపోవడంలాంటి స్టేజీలన్నీ దాటి

మెటీరియలిస్ట్‌గా మారిన నా మీద ఆ పిలుపులోని మార్దవం పెద్ద ప్రభావం చూపలేదు.

మళ్ళీ అదే పిలుపు. అదే మార్దవం. అదే లేతదనం! నేను స్థిమితంగా పడుకోలేక, కోపంగా లేచాను. ఏదయితే మనం వదులుకోవాలని గట్టిగా నిర్ణయించుకుంటామో అదే మన మనసు గోడల్ని తడుతూ వుంటుంది - పరీక్షలా...!

లైటువేసి, తీక్షణంగా ఆ కంఠంవేపు చూశాను. ఆ కంఠానికి మనలా ఓ ఆకృతి లేదు. తెల్లగా, దూదిలా, మంచులా, పొగలా... నేలకి రెండడుగుల ఎత్తులో నా ఎదురుగా అస్థిమితంగా తిరుగుతూ...

ఆ 'ఆత్మ'ని చూస్తే - నాకేమీ భయం వేయలేదు.

మనిషికి రెండు చేతులూ, రెండు కాళ్ళూ, కుళ్ళిపోయిన ఓ మెదడూ... ఇవన్నీ వుంటాయి. అందులో ఏ ఒక్కటి ఉపయోగించినా ఎదుటివాడికి ప్రమాదమే! కానీ ఆత్మతో అలాంటి ప్రమాదం ఏమీ లేదు. ఒట్టి గాలి కాబట్టి...!

కుర్చీలో కూర్చుని సిగరెట్ వెలిగించుకుంటూ, ''చెప్పు! ఎందుకు నా వెంట పడ్డావ్?'' అన్నాను చిరాగ్గా.

''నా కథ మీకు చెప్పుకోవాలనీ, మీతోనే వ్రాయించుకోవాలనీ!'' చెప్పింది ఆత్మ.

''అందువల్ల నాకేమిటి లాభం?'' సూటిగా అడిగాను.

ఆత్మ సమాధానం చెప్పలేదు. నిస్సహాయంగా సుళ్ళు తిరిగింది. నెమ్మదిగా అంది - ''లాభమూ, స్వార్థమూ, అవసరమూ తప్ప ఇక ఈ ప్రపంచంలో ఏమీ మిగలలేదా?''

''లేదు!'' కొట్టినట్టుగానే అన్నాను. అవును మరి. కుళ్ళి కంపుకొట్టే ఈ సమాజంలో... స్వార్థం ఏలుతున్న ఈ రాజ్యపు జనారణ్యంలో... ఇలా బలవంతంగా శరీరాల్లోంచి బయటకు వచ్చిన ఆత్మలు ఎన్నో వున్నాయి. వాటి తాలూకు కథలెన్నో వున్నాయి.

కానీ అవన్నీ కథలు కాదు!

కాలుతున్న రావణ కాష్టాలు!

దుఃఖంలేని దుఃఖభూయిష్టాలు!

ప్రతి ఇంటికీ పట్టిన అరిష్టాలు!

ఆ కథలంటే నాకు అయిష్టం! ఎందుకంటే నేను కమర్షియల్ రైటర్ని కాబట్టి! నేను కేవలం పాఠకుడి ఊహలతోనే ఆడుకుంటాను. అతనికి లేనిది - నా హీరోకున్నట్టు చూపించి, ఆ హీరో అతన్ని ఐడెంటిఫై చేసుకునేలా చేసి - ఆ పాఠకుడి బలహీనతలపైన పటిష్టమైన ఏసీగది నిర్మించుకుంటాను. తప్ప - కన్నీటి కథల్ని డ్రమటైజ్‌చేయను. అవి వినాలంటే నాకు అసహ్యం!

కారణం - నా పునాది కూడా కన్నీటి కథలమీదే ప్రారంభం కావడం!

చాలామందిలా నేనూ నా శరీరంలోంచి నా ఆత్మని వెలికి తీసుకోవాలనీ... నేనూ ఈ దుఃఖభూయిష్ట నరక ప్రపంచంనుంచి, చెదలుపట్టిన ఈ సంఘంనుంచి విముక్తి పొందాలని అసలు అనుకోలేదు. ఉనికిలేని నా కథకి ఉనికి తెచ్చుకున్నాను.

కాబట్టే ఆ ఆత్మ కోరిన కోరికని తిరస్కరిస్తున్నాను. కానీ ఈ రోజు ఆ ఆత్మ నాతో వాదన పెంచుకోబోతున్నట్టు, సంభాషణ కొనసాగించింది. ''నా కథ వ్రాయడంవల్ల మీకు నష్టమేమిటి?'' అంది.

''నష్టం లేకపోవచ్చు. కానీ లాభం వుండదుగా?'' అన్నాను.

''మీరు ఆశించే లాభం - అంటే కమర్షియల్‌గా పేరు రావడమేగా?''

''అవును. ఈ కన్నీటి కథలెవరు చదువుతారు. బోర్!'' విసుగ్గా అన్నాను.

''అక్కడే మీరుపొరబాటు పడుతున్నారు మాస్టారూ! నిజమైన పాపులర్ రైటర్ అన్నవాడు కన్నీటి కథల్నికూడా కమర్షియలైజ్‌చేయగలడు. మీకది చేతగాదని ఒప్పుకోండి. నేను ఇంకో రచయితని వెదుక్కుంటాను''

చాలా సూటిగా, గురితప్పకుండా తగిలిందామాట నాకు. 'నేను' అన్న భావంమీద తగిలిన శరాఘాతం!

నేనింకేమీ ఆలోచించలేదు. కలమూ, కాగితమూ అందుకుని ''నీ కథ చెప్పు'' అన్నాను. చాలా చిన్న లాజిక్ అది - పాపులర్ రైటర్‌కి ప్రతిదీ కథావస్తువే అన్న లాజిక్!

ఆత్మ సంతృప్తిగా చూసింది. కథ చెప్పడం మొదలుపెట్టింది.

★ ★ ★

## ఆత్మ చెప్పిన ఆత్మకథ!

నమస్తే! నా పేరు రాజు! వయసు పద్దెనిమిది!

ఇంత చిన్న వయసులోనే జీవితమనే గళ్లనుడికట్టు అక్షరాలు నేర్చుకోని నా ముందు నిలిచింది పరమపద సోపాన పటంలోంచి నిచ్చెనలన్నీ కాళ్లులేనివాడిముందు నిలుచున్నట్టు!

ఏ నిచ్చెనా ఎక్కలేక, పరమపదం పొందాలనుకుని చివరికిలా ఆత్మలా మిగిలిపోయాను.

అమ్మా నాన్నకి మేము ఆరుగురం సంతానం! 'ముగ్గురు ప్లస్‌లూ... ముగ్గురు మైనస్‌లూ' అని మా నాన్న సరదాగా తన స్నేహితులతో చెప్పుకునేవాడు.

ఆస్తిని గుణకారం చేసి - అది భాగించి - మా అందరికీ పంచాల్సిన ఆయన అసలు లెక్కలే తెలీని వ్యసనపరుడు. అందుకే మా కుటుంబం మొత్తంలో ఆయన మైనస్‌గా పరిగణింపబడతాడు.

ఆయనకి మందు దైవం! యావదాస్తీ హారతి కర్పూరం!

ముందు సంతానంగా మా అక్క పుట్టినప్పుడు - ఓ పండు కొంటే మా అమ్మ అక్కకు మొత్తం పండు ఇచ్చి తినమనేదిట! ఆ తరువాత అన్న పుడితే ఒకే పండుని రెండు భాగాలూ చేసి ఇద్దరికీ పంచేదట! వరుసగా ఆరుగురం పుట్టాం! అప్పుడూ పరిస్థితిలో మార్పులేదు... సంఖ్యనుబట్టి భాగాలు!

ఒకే పండు ఆరుముక్కలు!

పండ్ల సంఖ్య పెరగలేదు. మా నాన్న పెంచడు.

## అమెరికాలో అమితాబ్



ఈ మధ్య అమెరికాలోని ఓ సూపర్‌మార్కెట్‌లో షాపింగ్ చేసి ట్రావెలర్స్ చెక్ ఇచ్చాడట. అప్పుడు కౌంటర్‌లోని వ్యక్తి గుర్తింపు కార్డు అడగడంతో అప్‌సెట్ అయిన అమితాబ్ ఇండియాలో ఏ నెంబరుకు ఫోన్‌చేసినా నా గురించి చెప్తారన్నాడట - ఈ సంభాషణ వింటున్న ఇద్దరు ఇండియన్స్ పరుగున అక్కడకు వచ్చి అమితాబ్‌ను ఆదుకున్నారట - ఏది ఏమైనా... అమితాబ్‌కు ఇదొక తమాషా అనుభవమే!

- జూపిటర్

పెంచేదల్లా... ఆయనకు చేతనైందల్లా సంతానం సంఖ్య పెంచడమే!

పంచుకోవడం అప్పటినుంచే ప్రారంభమైంది మాకు! మమ్మల్ని పెంచుకోవడం మాత్రం భారమైంది మా నాన్నకు!

చేతగానితనాన్ని ఏమీ చేయలేనివారిమీదే ప్రదర్శించడం, చేతగానివాడికి సహజంగా అబ్బే విద్య! మా నాన్న మమ్మల్నందర్నీ చితకబాదేవాడు. అమ్మ ఏడ్పులూ... నాన్న వేడి ఊర్పులూ.. మాకు మాత్రం నిట్టూర్పులు... ఇదీ మా కుటుంబ పరిస్థితి!

ఓ చిన్న మొక్క ఎదగాలంటే గాలి, వెలుతురు, ఎండ, నీరు, సారవంతమైన భూమి... ఇత్యాది పరిస్థితులు ఎంత అవసరమో... నాలాంటి చిన్న కుర్రాళ్లు ఎదగడానికి డబ్బు, ప్రేమ, భద్రత, సరైన తిండీ, బట్టా, ఆరోగ్యవంతమైన ఇంటి వాతావరణం... ఇవన్నీ చాలా అవసరం! దురదృష్టమేమిటంటే - అందులో ఏ ఒక్కటీ నాకు లభించకపోవడం! మానవ సంబంధాలన్నీ డబ్బు చుట్టూరా అల్లుకుపోయి వుండడం విచారకరం. మా నాన్న కష్టపడడు. మమ్మల్ని పోషించడు. పాచిపని చేసే అమ్మ, అక్కల కష్టార్జితాన్ని మిగల్చడు!

కథంతా పాతదే! ఇంటికో విలన్! మా నాన్నలాంటి నాన్నలెంతోమందిని చూశాను. అయినా స్థితప్రజ్ఞుడిని కాలేకపోయాను. ఎందుకంటే నాకంత వయసూ, అనుభవమూ లేదు. 'ఇది తప్పు' అని తండ్రికి చెప్పగలిగే ధైర్యమూ లేదు. ముఖ్యంగా ఆ ఇంట్లో నాకు పెద్ద ఉనికి లేదు.

అమ్మంటే జాలి, అక్కలంటే సానుభూతి, ఇవేవీ పట్టించుకోని అన్నలమీద అసూయ! అలా నాకా ఇంటి మనుషులపట్ల ప్రేమకన్నా, నిర్లిప్తతే కలిగేది! క్రమక్రమంగా మేమంతా ఆ ఇల్లు అనబడే రైలులో ప్రయాణికులమయ్యాం! నాకన్నా పెద్దవాళ్లంతా ఎవరిక్కావాల్సిన తిండి వారు సమకూర్చుకునే ప్రయత్నంలో - ఎవరి స్వార్థం వాళ్లు చూసుకునేవారు. వాళ్లకి వాళ్ల అవసరాలు ముఖ్యం! నా తిండి, బట్టల సంగతి వాళ్లకి అనవసరం.

కథంతా నత్తనడక నడవడం దేవుళ్లయిన ప్రేక్షకులకి బోర్‌గా అనిపించిందేమో... చాలా మార్పుల్ని సృష్టించారు! మొదటి మార్పు అమ్మకి జబ్బు చేసి పోవడం! రెండో మార్పు నాన్న ఇంటికి రావడం మానేయడం! మిగతా మార్పులు వాటంతటవే సహజంగా జరిగిపోయాయి. అక్కలు ముగ్గురూ అత్తారింట్లో భద్రంగా చేరిపోయారు. ఓ అన్న గూండాగా మారిపోయి జైలుకెళ్లిపోయాడు. ఇంకో అన్న 'అన్నల్లో' కలిసిపోయాడు. నాకెవరున్నారు? ఎవరూ లేరు!

ఓ అక్క మొగుడు మంచాడు కాదని రానీలేదు! ఇంకో అక్క - అత్త మంచిది కాదని రానీలేదు! మూడో అక్క - ఆమే మంచిదికాదు! అందుకే ఆమెకూడా రానీలేదు.

నాకోసం ఎవరూ మిగలలేదు. ఏమీ లేదు! తిండీ, బట్టా, అమ్మా, నాన్నా, అక్కా, అన్నా.... ఏమీ లేదు! ముఖ్యంగా ప్రేమ లేదు!

ఆకలి, అభద్రత... నన్ను దొంగగా మార్చి జైలుకు పంపాయి! తిరిగొచ్చాక ఈ సమాజం నాకు దొంగగా ముద్రవేసి తరిమి తరిమి కొట్టింది! విచ్ఛిన్నమైన కుటుంబానికి - విషాదంగా మిగిలిన సాక్ష్యాన్ని నేను. తోడుకోసం అలమటించి, ప్రేమకోసం పరితపించి... గూడే దొరకని చిన్ని గువ్వని నేను...!

ఏమీ దొరకని నాకు - చివరికి సులువుగా దొరికిందొక్కటే... విషం!!

★ ★ ★

''ఇప్పుడు చెప్పండి రచయితగారూ! నా చావుకి

రణం ఏమిటి?'' అడిగింది ఆత్మ.

అప్పటికే కదిలిపోయిన నేను కసిగా చెప్పాను డబ్బు'' అని.

ఆత్మ అసంతృప్తిగా చూసింది. 'కాదు. ఇంకేదో ంది!' అన్న భావం ఆ పొగలో నాక్కనిపించింది. త్మ స్థిరంగా అంది.

''కాదు మాస్టారూ! డబ్బు కానేకాదు!''

''మరి?''

ఆత్మ కంఠం అస్థిమితంగా కదిలి, చివరికి ంగా చెప్పింది -

''ప్రేమరాహిత్యం!''

నేను ఉలిక్కిపడి తలెత్తాను. ఆత్మ కొసాగించింది ''అవును మాస్టారూ! ఈ నుషుల్ని పట్టి ఆడించేదీ... ఈ ప్రపంచాన్ని ంచేదీ... ఒకే ఒక్కటి అదే ప్రేమరాహిత్యం''

నివ్వెరపోయి, నిశ్చేష్టుడినై ఆ ఆత్మముందు గ్యుడినే అయి అద్భుతాన్ని చూస్తున్నట్టు స్తున్నాను. పద్దెనిమిదేళ్లు నిండని ఆ చిన్ని లో ఎంత సంఘర్షణ జరిగి వుండకపోయి టే - బ్రతుకు పుస్తకానికి కొత్త నిర్వచనం దిస్తుంది?

ఆత్మ తిరిగి చెప్పసాగింది. ''నిజం మాస్టారూ! వ సంబంధాల పటిష్టతని బలహీనపరిచే మ్మారి ఈ ప్రేమ రాహిత్యం! మనిషినీ, సునీ నిర్వీర్యపరిచి, నిస్తేజంగా మార్చి, తలోకి నెట్టివేసేది ఈ ప్రేమ రాహిత్యం! బిడ్డనీ, తండ్రి-కొడుకునీ, అక్క-తమ్ముడినీ, -మనిషినీ స్వార్థరహితంగా ప్రేమించిననాడు ర్షణ లేదు. నాలాంటి ఆత్మ లేదు! యుద్ధం

త్మ ఆవేదనని నివేదిస్తూనే వుంది... ఆ నని నా వేదనపై ఆజ్యంలా కురుస్తోంది. రం నేనూ డబ్బు సంపాదనలో పడి నా భార్యని అలక్ష్యం చేశాను. ఆమె 'లేచిపోవడానికి' ముఖ్య కారణం... ఆత్మ చెప్పిన కారణం... 'ప్రేమ రాహిత్యం!'

ఆత్మకు పాదాలు లేవు - శిరసు వంచి పాదాభివందనం చేద్దామంటే!

మౌనంగా చేతులు జోడించాను! ఆత్మ శెలవు తీసుకుంది!

నేను నిశ్శబ్దంగా చూస్తూండిపోయాను.

నిజమే! సృష్టిని సృష్టించిన దేవుడు మనిషిని సృష్టించాడు. మనిషిని సృష్టించిన ఆ దేవుడే మనసునీ సృష్టించాడు. ఆ మనసులో 'ప్రేమ' అనే భావనని నింపాడు.

ఆ ప్రేమ సరిగ్గా పంచినరోజు వంశీలాంటి చావులుండవ్! వంశీలాంటి ఆత్మలుండవ్! సంఘర్షణ వుండదు!

ప్రేమరాహిత్యపు వేదనా, విధిశోధనా, రోదనా, మరణయాతనా ఏమీ వుండవ్!

విశ్వజనీనమైన ప్రేమ నెలకొన్నరోజు ప్రపంచ యుద్ధాలే వుండవ్!

ఓం శాంతి శాంతి శాంతిః

అంతా శాంతి!

★ ★ ★

వంశీ కథ-

కథకాదు!

కాలుతున్న రావణకాష్టం!

దుఃఖం లేని దుఃఖభూయిష్టం!

ప్రతి ఇంటికీ పట్టిన అరిష్టం!

అందుకే - ఈ కథంటే నాకు చాలా ఇష్టం!!

(తన స్నేహితుడి కథని, నా కథకి వస్తువుగా ఇచ్చి, అచ్చులో చూడకముందే యాక్సిడెంట్లో కన్నుమూసిన నా తమ్ముడు చి॥ ఆసం మురళీకృష్ణకి ఈ కథ అంకితం!)